మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 14 | బుధవారం | 11 - 06 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## మంత్రి విద్యాసంస్థల్లో దోపిడీ



4లో..

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నా..





- అత్యాచార ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- అనంతపురం జిల్లా ఘటనపై చంద్రబాబు సీరియస్
- గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం
- వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న రెండు అత్యాచార ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులకు సంబంధించి విచారణ వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్షపడేలా చూడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని, గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం

2లో..



### ప్రధాని మోదీ మరో

## సంచలన నిర్ణయం

మన గళం, న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలు, 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు, సమిష్టి భాగస్వామ్యంతో భారతదేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని భారత

2లో..

### సజ్జల చేసిన వ్యాఖ్యలపై

## షర్మిల ఫైర్




మన గళం, అమరావతి : వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ

2లో..

### జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం

## అభినందనీయం



- మహిళలపై వీవీఆర్ కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు
- జాతీయ మహిళా కమిషన్, ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు మంత్రి లోకేశ్ ప్రశంసలు

మన గళం, అమరావతి : అమరావతి మహిళలపై సాక్షి చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతి

2లో..



### పోలవరం ప్రాజెక్ట్‌పై వైసీపీ

## దుష్ప్రచారం

### వైసీపీపై మంత్రి నిమ్మల రామానాయుడు ఫైర్

మన గళం, ఏలూరు: పోలవరం ప్రాజెక్ట్ నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయని అన్నారు. డీ వాల్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

2లో..



### గవర్నర్, సీఎం మధ్య

## ముదురుతున్న వివాదం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన ఇప్పుడు కర్ణాటక గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య వివాదానికి దారితీసింది. విధాన సౌధలో జరిగిన కార్యక్రమాన్ని తాము ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి

2లో..


### కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై

## మాజీ సీఎం జగన్ ఆగ్రహం

### రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం

మన గళం, అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా,





### నన్ను చూసుకొనే

## నాకు పొగరు

మన గళం, హైదరాబాద్ : పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు పండుగలా జరుగుతున్నాయి. బాలయ్య అభిమానులు, తెలుగుదేశం పార్టీ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బసవ తారకం హాస్పిటల్‌లో

2లో..

### ఏడాది పాటు

## నకిలీ పోలీస్ స్టేషన్



- నకిలీ యూనిఫాంలు, ఐడీ కార్డులతో పెట్రోలింగ్, దాడులు

మన గళం డెస్క్ : నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి, దాదాపు ఏడాది పాటు యథేచ్ఛగా అక్రమ కార్యకలాపాలు కొనసాగించిన షాకింగ్ ఘటన బీహార్‌లో వెలుగులోకి వచ్చింది. నిందితుడు

2లో..

# గవర్నర్, సీఎం మధ్య ముదురుతున్న వివాదం

సిద్ధరామయ్య ప్రకటించగా, దీనికి విరుద్ధంగా రాజ్‌భవన్ మరో ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రే అధికారికంగా ఆహ్వానించారని రాజ్‌భవన్ వర్గాలు స్పష్టం చేశాయి. వాస్తవానికి, తొలుత ఆర్సీబీ జట్టుకు రాజ్‌భవన్‌లోనే ఆతిథ్యం ఇవ్వాలని భావించారు. ఈ విషయంపై గవర్నర్ కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సంప్రదించి, కార్యక్రమ సమన్వయం చూడాలని కోరింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వమే విధాన సౌధలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఎస్ తెలియజేశారు.

"విధాన సౌధలో నిర్వహించే ఆర్సీబీ ఆటగాళ్ల అభినందన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా గవర్నర్‌ను ముఖ్యమంత్రే అధికారికంగా ఆహ్వానించారు" అని రాజ్‌భవన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవహారంపై కర్ణాటక ప్రభుత్వం ఆచితూచి స్పందిస్తోంది. తొక్కిసలాట చిన్నస్వామి మైదానం వద్ద జరిగిందని, విధాన సౌధ వద్ద కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం చెబుతోంది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయని ఆరోపించింది. "మా ప్రభుత్వం ఈ తొక్కిసలాట కేసును తీవ్రంగా పరిగణిస్తోంది" అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తెలిపారు. తాను ఈ కార్యక్రమానికి కేవలం ఆహ్వానితుడిని మాత్రమేనని, తొక్కిసలాట జరిగిన విషయం తనకు రెండు గంటలు ఆలస్యంగా తెలిసిందని చెబుతూ పోలీసుల సస్పెన్షన్‌ను సమర్థించుకున్నారు. విధాన సౌధలో జరిగిన వేడుకకు క్రికెట్ వర్గాల నుంచి ఆహ్వానం అందిందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాదని ఆయన పేర్కొన్నారు. చిన్నస్వామి మైదానం వద్ద జరిగిన కార్యక్రమానికి తనను ఆహ్వానించలేదని కూడా సీఎం స్పష్టం చేశారు.

# ఏడాది పాటు నకిలీ పోలీస్ స్టేషన్

మొదటిపేజీ తరువాయి రాహుల్‌కుమార్ షా పూర్ణియా జిల్లా పరిధిలోని మోహని గ్రామంలో ఈ నకిలీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశాడు. గ్రామీణ రక్షాదళ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ స్థానిక యువతను నమ్మించి వారి నుంచి లక్షల రూపాయలు వసూలు చేశాడు. కానిస్టేబుల్, చౌకీదార్ వంటి పోస్టుల పేరుతో ఈ అక్రమ నియామకాలు చేపట్టాడు. ఒక్కో యువకుడి నుంచి రూ. 2,500 నుంచి రూ. 5,000 వరకు దండుకున్నట్టు తెలుస్తోంది. ఇలా డబ్బులు చెల్లించిన వారికి పోలీసు యూనిఫాంలు, లాఠీలు, నకిలీ గుర్తింపు కార్డులు కూడా అందజేశాడు. వారితో గ్రామాల్లో పెట్రోలింగ్ చేయించడం, మద్యం అక్రమ రవాణాపై దాడులు నిర్వహించడం వంటి పనులు చేయించాడు. ఈ దాడుల ద్వారా వచ్చిన డబ్బులో కొంత భాగం తాను ఉంచుకుని, మిగిలిన మొత్తాన్ని తన కింద పనిచేస్తున్న నకిలీ ఉద్యోగులకు పంచిపెట్టేవాడు. అంతేకాకుండా, అక్రమ రవాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని లంచాలు తీసుకుని తిరిగి వారికే అప్పగించేవాడు. దాదాపు ఏడాది పాటు ఈ నకిలీ పోలీసుల దందా ఎలాంటి ఆటంకం లేకుండా సాగింది. అయితే, ఇటీవల ఈ వ్యవహారం గుట్టు రట్టవడంతో ప్రధాన సూత్రధారి అయిన రాహుల్‌కుమార్ షా పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# ప్రధాని మోదీ మరో సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సమిష్టి విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు, ప్రజల మనస్సులలోని సుపరిపాలనను పరీక్షించాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా నమో యాప్‌లో 15 ప్రశ్నలతో కూడిన జన్-మాన్ సర్వే ప్రారంభించారు. వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొనిందో తెలుసుకుంటారు. గత 11 సంవత్స రాలుగా జరిగిన సంక్షేమ, అభివృద్ధి పట్ల తన భావాలను, విశ్వాసాన్ని సోషల్ మీడియా పై పోస్ట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై స్పష్టమైన దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే సూత్రాలతో మార్గనిర్దేశం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం వేగం, స్థాయి, సున్నితత్వంతో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి కేంద్రీకరించింది. నేడు, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వర్తమాన పరిస్థితులు, డిజిటల్ ఆవిష్కరణ వంటి కీలక అంశాలపై ప్రపంచ స్వరంగా భారత్ మారింది. "సమిష్టి విజయం పట్ల గర్విస్తున్నాము. అదే సమయంలో, అభివృ ద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశ, విశ్వాసం, కొత్త సంకల్పంతో మేము ముందుకు సాగుతున్నామని" ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్న..

మొదటిపేజీ తరువాయి జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత బాలికపై రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ చిన్నారిపై అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం నాడు అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. అలాగే బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. చిన్నారికి పూర్తి భద్రత కల్పించామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు.

# సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

మొదటిపేజీ తరువాయి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

# జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

మొదటిపేజీ తరువాయి స్తున్నామని తెలిపారు. అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళుతుందని ఆయన తెలిపారు."అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు. వారి పోరాటానికి, త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు.



మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# పోలవరం ప్రాజెక్ట్‌పై వైసీపీ దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి గత జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు తమకు అర్థం కాలేదని, ఎప్పటికీ పూర్తవుతుందో చెప్పలేమని నాటి వైసీపీ మంత్రులు అన్నారని గుర్తుచేశారు మంత్రి రామానాయుడు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. వర్షాకాలంలో కూడా పనులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బట్రస్ డ్యామ్ పనులు పూర్తి కావొచ్చాయని అన్నారు. ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80 శాతానికి పైగా పూర్తయ్యాయని వివరించారు. పోలవరం పనులు వేగంగా జరుగుతుంటే ఓర్వలేకే వైసీపీ మీడియా అసత్య కథనాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు మంత్రి నిమ్మల రామానాయుడు. మీడియా సమక్షంలో ప్యానల్ వెడల్పును 1.5 మీటర్లు ఉంది అంటూ, కళ్లకు కొట్టొచ్చినట్లు బావర్ ప్రతినిధులు కొలిచి చూపించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డీ వాల్‌ను 1.5 మీటర్ల మందంతోనే నిర్మిస్తుంటే ప్రజలను వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ పనులను జర్మనీకి చెందిన ఎక్స్‌పర్ట్ బావర్ కంపెనీతో మేఘా



కంపెనీ పనులు చేయిస్తుంటే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు. "మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు.

# నన్ను చూసుకొనే నాకు పొగరు

మొదటిపేజీ తరువాయి బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బాలయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. మా నాన్న హీరో అవుతానని అనేవారు. అలాంటిది ఓ రోజు మెడిసన్ ఎగ్జామ్‌కు అప్లయ్ చేయమన్నారు. నిజజీవితంలో డాక్టర్ కాకపోయినా.. సింహా సినిమాలో వైద్యుడిగా నటించాను. ప్రతి ఏడాది జన్మదినోత్సవం జరుపుకుంటాను. కానీ ఈసారి నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకోవటం.. పద్మభూషణ్ అవార్డ్ నాకు రావటం ప్రత్యేకం..వరుసగా నేను చేసిన నాలుగు సినిమాలు హిట్స్ అయ్యాయి. గతంలో నేను ఓ మాట అన్నాను.. ఇకనుంచి నేనేంటో చూపిస్తానని.. ఇతనికీ అంత తెలుసా.. పొగరా అనుకుంటారేమో.. నా గురించి నేను తెలుసుకోవటం కంటే పెద్ద విద్య ఏముంటుంది.. నాకు పొగరే.. నన్ను చూసుకునే నాకు పొగరు.. దర్పం.. మనిషికి పట్టుదల క్రమశిక్షణ ఉండాలి. అఖండ -2 చిత్రీకరణ కోసం జార్జియాలో మైనస్ 4 డిగ్రీల వాతావరణంలో స్లీవ్ లెస్ షర్ట్‌తో నటించా.. నటుడిగా అది నా బాధ్యత' అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

# ఫ్లాట్ గా ముగిసిన భారత స్టాక్ మార్కెట్... ఐటీ షేర్లలో కొనుగోళ్ల సందడి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా ఒడిదొడుకులకు లోనైన సూచీలు చివరికి మిశ్రమంగా స్థిరపడ్డాయి. సెన్సెక్స్ 53.49 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 82,391.72 వద్ద ముగియగా, నిఫ్టీ కేవలం ఒక పాయింటు లాభపడి 25,104.25 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ షేర్లలో కొనుగోళ్ల సందడి కనిపించింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.67 శాతం మేర లాభపడింది. దీంతోపాటు ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్, మీడియా, ఎనర్జీ, కమోడిటీస్ రంగాల సూచీలు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే, ఆటో, పీఎస్‌యూ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్టీ, మౌలిక సదుపాయాల రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురై నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ ప్యాక్‌లో టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, నెస్లే, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడిన వాటిలో ఉన్నాయి.

మా కలం.. మీ గళం.. మన గళం దిన పత్రిక

# ఘనంగా ఏ.పి.యు.డబ్ల్యూ.జె 2025-డైరీ..ఆవిష్కరణ

**– ఆవిష్కరించి, అభినందించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర**



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ఏ.పి.యు. డబ్ల్యూ. జె 2025–డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్లోని హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర ఈ డైరీని ఆవిష్కరించి, యూనియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐ,జె.యు.జాతీయ కౌన్సిల్ సభ్యుడు జి.కొండప్ప, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఇ.ఎన్.రాజు,సంయుక్త కార్యదర్శిశివరాజ్ కుమార్,సుమన్ టి.వి.ఇంఛార్జ్ ఎన్.జి.కిరణ్, సీనియర్ కరెస్పాండెంట్ యస్.బి.నందకిషోర్, రిపోర్టర్ ఎన్.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ద్వారా బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు రూరల్ : సినీ నటుడు, హిందూపురం ఎం.ఎల్.ఏ పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఢిల్లీ పర్యటన లో ఉన్న ఆయన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న మీకు సంపూర్ణ ఆరోగ్యం , సుఖసంతోషాలు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా..సినీ , రాజకీయ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్ లో పోస్ట్ చేసారు.

## సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి,ఎల్.ఎస్.యు.యం.కమిటీ సభ్యులైన శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకట హరినాథ్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలసి మంగళవారం నాడు కర్నూలు బుధవారపేట లోని సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మంగళవారం ఈ తనిఖీలు చేపట్టారు. ఆశ్రమంలోనీ పిల్లలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవని అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు, ఇకనుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీసిపిఓ శారద మరియు పద్మ డిస్ట్రిక్ట్ ప్రొబేషనరీ ఆఫీసర్ దివాకర్ పాల్గొన్నారు.

# తొలి ఏడాదిలోనే 70% హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం

**– జిల్లా టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి.**



మన గళం,కర్నూలు సిటి : రాష్ట్రంలో తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజలకిచ్చిన హామీలలో 70% నెరవేర్చడం జరిగిందనీ, గతంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం తను అధికారం చేపట్టిన తర్వాత ఏడాదిలో కేవలం 10% హామీలను మాత్రమే అమలు చేయడం జరిగిందనీ తెలుగుదేశంపార్టీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వం రూ. 10 లక్షల కొట్ల మేరకు రుణ మోపిందనీ, ఏడాదికి సుమారు రూ.60వేల కోట్ల వడ్డీ, అసలు చెల్లించాలి. దీనికి తోడు రూ. 1.40 లక్షల కోట్లు బకాయిలు పెట్టి పోయారనీ ఆయన గుర్తుచేశారు. ఈ విధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా దివాళా తీసివున్న పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు ప్రభుత్వం తన అనుభవం, ప్రతిష్ట, కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం హామీలు అమలు చేయలేదన్నారు. రూ. 4 వేల పించన్ దేశంలోనే రికార్డు ఇందులో చంద్రన్న పెంచింది రూ.2,834 వై.సి.పి. ప్రభుత్వం ఏడాదికి రూ. 250 పెంచితే కూటమి ప్రభుత్వం మొదటి నెలే రూ. 1000 పించన్ పెంచింది. ఏడాదికి రూ.33 వేల కోట్లు, ఐదేళ్లలో రూ. 1,60 లక్షల కోట్లు పింఛన్ల నిమిత్తం ఖర్చుచేయడం జరుగుతుంది. 204 అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంబించి లక్షలాది మంది పేదవారి ఆకలి తీర్చుచున్నారు. 21 ప్రదాన దేవాలయాలలో నిత్యాన్నదానం, ఇంటర్ విధ్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం పునః ప్రారంభంచేయడం, టి.టి.డి.లో నిత్యాన్నదానం ప్రవేశపెట్టింది. యన్.టి.ఆర్.ని గుర్తుచేశారు. 16347 ఉపాధ్యాయ నియామకాలకు డి.యస్.సి. నోటిఫికేషన్ విడదుల6, 100 కానిస్టేబుల్ నియామకాలు, గత ఐదేళ్లలో జగన్ ఒక్క డియస్సి కూడా నిర్వహించలేదు. ఖరీఫ్, రబీలో 55 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం సేకరణ, 2023–24 జగన్ పాలనలో సేకరించిన దానికంటే 13 లక్షల మెట్రిక్ టన్నులు అదనం. 24 గంటల్లోనే రైతుల కాతాలో ఇప్పటికే రూ.13 వేల కోట్ల మేరకు జమ, జగన్ పెట్టిన బకాయిలు 1,674 కోట్లతో కలిసి, పాడి రైతులకు 2 లక్షల సబ్సీడీతో షెడ్ల నిర్మాణం, 90% సబ్సీడీతో డ్రిప్ పరికరాల పంపిణీచేయడం జరిగిందన్నారు. రూ.9.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 5.70 లక్షల ఉద్యోగ, ఉపాధి షవకాశాలు, రూ. 720 వేల కోట్లతో హైవే ప్రాజెక్టులు, మరో రూ. 70 వేల కూళిట్లతో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, 175 నియోజకవర్గాలలో యం.యస్.యం. ఈ పార్కులు, దారి మళ్లించకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1987 కోట్లు పంచాయతీలకు విడుదల చేయడం, గుంతల మయమైన రోడ్ల కారణంగా జగన్ ప్రమభుత్వం హయాంలో ప్రమాదాలకు గురై 43 వేల మంది మృత్యువాతపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 20 వేల కి.మీ. మేరకు రోడ్లకు మరమ్మత్తులు చేయడం, విటితోపాటు సి.సి. బి.టీ, రాష్ట్ర రహదారులు 7 వేల కి.మి. నిర్మించడమైనది. ఉచిత ఇసుక వల్ల 125 వృత్తుల, వ్యాపారాలకు ప్రోత్సాహం, 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పనులు. జగన్ పాలనో నాసిరకం మద్యం కారణంగా కిడ్నీ, లివర్, మానసిక రోగాలు గతం కన్నా రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతం అన్ని బ్రాండ్ల నాణ్యమైన మద్యం సరఫరా. ఫీజ్ రియింమర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, దాన్యం, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు మొదనలైన వారికి గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ. 24 వేల కోట్లు చెల్లింపు, పోలవరానికి కేంద్రం నుండి రూ.12,157 కోట్లు సాధన, నిర్వాసితులకు రూ.1,000 కోట్లు చెల్లింపు, అమరావతి నిర్మాణానికి కేంద్రం నుండి రూ. 15 వేల కోట్లు సాధన, ప్రధనితో పునః ప్రారంభం. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు రూ. 11,440 కోట్లు, విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయానికి ప్రదాని శంకుస్థాపన, అనకాపల్లిలో రూ.1.35 కోట్లతో ఆర్సెలార్ మపిట్టల్ స్టీల్ ప్లాంట్, రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపిసి గ్రీన్, విశాఖలో టీసిఎస్ఈ ఒప్పందం. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు రూ. 2,786 కొట్లు, కొప్పర్తి పడారిశ్రామిక వాడకు రూ.2.137 కోట్లు కేంద్రం నుంచి సాధన, హంద్రీనివా విస్తరణకు రూ.3,800 కోట్లు, హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్మాణాత్మక కృషి, చేశారన్నారు.

## ఇందిరా గాంధి నగర్లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

మన గళం,కర్నూలు లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మంగళవారం ఇందిరా గాంధి నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొన్నారు . వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్ లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని పట్టణ వసతి గృహ నిర్వాహకురాలి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకటరమణ, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనారు.




## నారా వారి పాలనలో నరబలి జరుగుతోంది



మన గళం,కర్నూలు పాతబస్తీ : రాష్ట్రంలో నారా వారి పాలనలో నరబలి జరుగుతుందని కర్నూలు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నాయకురాలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ మహిళల రక్షణ పై లేదని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు శశికళ విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి కూటమి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. చంద్రబాబు పాలనలో అత్యాచారాలు, హత్యలు జరిగాయని, చిన్న పిల్లల నుండి మహిళల వరకు రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం లేదన్నారు. ఇదే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉండి ఉంటే మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేసే వారని, దిశ యాప్ ద్వారా రక్షణ కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు తిరగబడి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి విద్యాసంస్థల్లో దోపిడీ



- విద్యాసంస్థల్లో పుస్తకాల విక్రయాలు దారుణం
- కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి .
- ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ డిమాండ్

మన గళం,కర్నూలు సిటి : రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విద్యాసంస్థలలో పుస్తకాలను విక్రయిస్తూ వ్యాపారం చేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కార్యదర్శి సాయి ఉదయ్ అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలైన నారాయణ, సిరాక్, కీర్తి విద్యాసంస్థల ఎదుట పుస్తకాల విక్రయాల్ని అడ్డుకున్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. కర్నూలు నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని తెలిపారు. దోపిడీ పరమావధిగా వీటిని నెలకొల్పుతున్నారని విమర్శించారు. వేలాది ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ గా విద్యా వ్యాపారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. జూన్ 12న విద్యాసంస్థలు తెరవాల్సి ఉండగా ఒకటో తేదీ నుంచి ప్రవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు తెరిచి వ్యాపారం చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి పుస్తకాలు, అధిక ఫీజులు పెంచి విక్రయిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని విద్యాసంస్థల జాబితాను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఒక బ్రాంచ్ కు అనుమతి తీసుకొని పది బ్రాంచ్ లు కొనసాగిస్తున్న విద్యాసంస్థలపై పోరాడతామని హెచ్చరించారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ఆందోళన చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు అంజి, మల్లేష్ నగర సహాయ కార్యదర్శిలు పృద్వి, ఆదిత్య నగర కమిటీ సభ్యులు చరణ్, హర్ష, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



మన గళం,కర్నూలు సిటి : పొలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం శాసనసభ్యులు, తెలుగు చలనచిత్ర నటులు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా మంగళవారం నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పేరపోగు రాజు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం, ఎం. డి. ఓ మీటింగ్ హాల్ నందు రక్తదాన శిభిరం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను నాయకులు కట్ చేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, కె.డి.సి.సి.బి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.,

## పథకాలే లక్ష్యంగా ముందుకు సాగండి



మన గళం,కర్నూలు సిటి : ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా అవుట్డోర్ స్టేడియం నందు రెండోవ రోజు జిల్లా స్థాయి యోగాసన పోటీలను రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాసర రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థులు ప్రతిభ చూపి పథకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో పతాకాలు సాధించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.అనంతరం రాష్ట్ర యోగ సంఘం ఛైర్మెన్ లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యోగా దినోత్సవ వేడుకలను పెద్ద సంఖ్యలో నిర్వహించడాన్ని అభినందిస్తున్నామన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం పంతులుగా చేసేందుకు దేశ ప్రధానమంత్రి చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. పోటీలకు న్యాయ నిర్ణీతలుగా డాక్టర్ పద్మావతి,కృప,ముని స్వామి,నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ పండుగ



మన గళం,కర్నూలు సిటి : కర్నూలు నగరంలో 32 వ వార్డు ముజఫర్ నగర్ గంగావతి నగర్ లో నివాసముండే రజక వృత్తిదారులు ప్రతి సంవత్సరం జూన్ మాసంలో గంగమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం మంగళవారం ముజఫర్ నగర్ గంగావతి నగర్ షారుక్ నగర్ లో నివాసం ఉండే రజక వృత్తిదారులు గంగమ్మ ను ఇంటింటికి తిప్పి ఉత్సాభరితంగా ఆంద్రినది ఒడ్డున ఉన్న గంగమ్మ మాతకు వీధిలో పోయి ఊరేగింపుతో గంగమ్మ పూజను చేయడం జరిగింది నిత్యం నీళ్లలో ఉండి బట్టలను శుభ్రం చేసే సందర్భంలో ఆ గంగమ్మ తల్లి మాకి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని గంగమ్మ పూజని జరుపుకుంటామని స్థానిక రజక వృత్తిదారులు మరియు ఏపీ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నప్పటికీ నేటికి కూడా ఎన్నికల ముందు రజక వృత్తిదారులకు ఇచ్చినటువంటి హామీలను అమలుపరచడంలో విఫలమైందని రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఉత్సవ విగ్రమ్లా ఉన్నదని అదేవిధంగా స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ కూడా అరటికులపై సాంఘిక బహిష్కరణలు దాడులు జరుగుతున్నాయి వీటిని అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా కర్నూల్ నగరం ముజఫర్ నగర్ ప్రాంతంలో మోడ్రన్ దోబీ ఘాటును ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి రజక వృత్తిదారునికిబ 5000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని ఇంటి దగ్గరే వృత్తి చేసే వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని రజక కార్పొరేషన్ కి నిధులు కేటాయించి గతంలో చేసుకున్నటువంటి సొసైటీలకు బ్యాంకుతో నిమిత్తం లేకుండా రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరడం అయినది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సి. రమణ నగర నాయకులు లక్ష్మన్న, దేవేంద్ర,స్థానిక రజక వృత్తిదారులు మహిళలు దర్గమ్మ .జయమ్మ. పుష్ప. లోకేశ్వరి. రేణుక. లక్ష్మి. పుష్పవతి. కావ్య. మనెమ్మ .శ్రీదేవి. వెంకటలక్ష్మి. ముజఫర్ నగర్ వార్డు నాయకులు శివ నాగరాజు మధు దేవేంద్ర శ్రీనివాసులు చిన్న పుల్లన్న స్థానిక రజక వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సి.సి.రోడ్డు పనులకు భూమి పూజ



మన గళం,కర్నూలు రూరల్ : కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం స్టాంటన్ పురం లొ సి సి రోడ్లు, కాలువ పనులకు కేడీసీసీబీ చెర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లొ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సి సి రోడ్లకు, కాలువలకు రూ.38లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అలాగే మూడు వార్డ్ లకు కలిసి ఒక కోటి ఇరవై ఆరు లక్షలు అభివృద్ధికి మంజూరు చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇంకా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా ఓ ఔషధం

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన దివ్య ఔషధమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా-ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమానికి ఆయన హాజరై, ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలన్నారు. ప్రజలకు యోగాపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నగరంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోచ్‌లు అవినాష్ శెట్టి, మునిస్వామి, అక్షర, తదితరులు పాల్గొన్నారు.




- నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

## కోడుమూరులో వైభవంగా జరిగిన పద్మభూషణ్ యువరత్న నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు పద్మభూషణ్ యువవరత్న నందమూరి నటసింహం బాలయ్య బాబు 65వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈరోజు పాత బస్టాండ్ నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నందమూరి అభిమానులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నందమూరి సేవా సమితి అధ్యక్షులు బిపి ఎల్లప్పనాయుడు మాట్లాడుతూ మరియు ఆమడగుంట్ల మాదన్న బలరాం పద్మ భూషణ్ యువరత్న నందమూరి బాలకృష్ణ 65 వసంతాలు పూర్తి చేసుకున్న కూడా యువ హీరోలకు పోటీగా వరుస విజయాలతో కళామతల్లి సేవ చేస్తూ అలాగే రాజకీయ రంగంలో కూడా మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి రాజకీయ రంగంలో చురుగ్గా పాల్గొంటూ పాల్గొంటూ అన్ని విధాలుగా పేదలకు అందుబాటులో ఉంటూ పేదలకు సేవనందిస్తూ ఈ రోజు మా అందరికీ ఆదర్శప్రాయుడుగా ఉండడం ఆయన అభిమానులుగా మేము గర్వపడుతున్నాము అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్రిటిష్ రాముడు మధు ధనుంజయ్ ముడుములకుర్తి మల్లేష్ పాలకుర్తి రంగన్న బడిషా గౌడ్ బీరువాల లక్ష్మన్న దావూద్ డీలర్ కృష్ణ రాముడు తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్– రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్– అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి.ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాల (%ఐతీతీశీతీఱర ఖఎఱజఱ–అవం%) కు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఒకె నిస్తేజంగా మారిపోయింది. పిఒకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం.కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఒకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఒకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా– ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది.రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.

రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ –రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో– పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది.15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం.

# పేడరంగు సేవించి వివాహిత మృతి .




మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజవర్గం అవుకు పట్టణంలో సోమవారం రాత్రి పేడరంగు తాగి కటికాల లక్ష్మీదేవి (55) మృతి చెందినట్లు 108 ఈఎంటి జనార్దన్ రెడ్డి తెలిపారు. జనార్దన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని కేడిసిసి బ్యాంక్ సమీపంలో లక్ష్మీదేవి పేడ రంగు తీసుకొని మృతి చెందిందని మృతురాలికి ఇద్దరు కుమారులు మనోహర్, కరుణాకర్ వున్నారు అని తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

## గిరిజన విద్యార్థిని హత్య చేసిన దుండగు లను వెంటనే శిక్షించాలి. గిరిజన సంఘాల డిమాండ్...



మన గళం డోన్ అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని దారుణంగా హత్య హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్%చీఖీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు ఎరుకలక్కల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎరుకుల గోపాల్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఎన్ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి గాలేటి శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు వెంకటేష్ సుగాలి సేవా నాయక్లు లు తన్మై యి నగరంలోని వివేకానంద కళాశాలలో ఇంటర్ సెకండియర్ పూర్తిచేసుకుని ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థిని కిడ్నాప్ చేసి కూడేర్ మండలం గుట్కూర్ సమీపంలో అనంతపురం బళ్లారి ప్రధాన రహదారి పక్కన హత్య హత్య చేసినటువంటి దుర్మార్గులను ఇలాంటి హత్యలు చేయకుండా ఉండాలంటే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సమాజంలో ఇప్పుడిప్పుడే గిరిజనులు చదువు పరంగా ఎదుగుతున్నారని అలాంటి వారిని ఇలా చేయడం చదువుకు దూరం చేయడమే ఉద్దేశంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి రేపు సుడిగాలి పర్యటన



మన గళం డోన్ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఒక సంవత్సరం అవుతున్న శు భ సందర్భంగా డోన్ నియోజకవర్గ శాస నసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా రేపు పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపన చేయనున్నారు. రేపటి పర్యటన వివరాలు.... ఉదయం 9.30 గంటలకు డోన్ మండలం ఉడుములపాడు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖఆధ్వర్యం లో నియోజకవర్గం లో జరిగిన పలు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం. ఉదయం 10:00 నీ లకు - ఉడుములపాడు గ్రామ సమీపానగల కేజీబీవీ పాఠశాలలో డార్మెటరీ భవనానికి శంకుస్థాపన కార్యక్రమం. ఉదయం 11: 00 నిమిషాలకుప్యాపిలి మండలం చిన్నపుదిల్లాలి గ్రామంలో చిన్నపుదిల్లా– ఎస్ గుండాల పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పని ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 12:00 నిమిషాలకు ప్యాపిలి మండలం గార్లదిన్నె గ్రామంలో గార్లదిన్నె– బూరుగుల–కోన ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 3 కోట్ల 25 లక్షలరూపాయల విలువ గల రోడ్డు మరియు సిమెంట్ నగర్– రామతీర్థం రోడ్డు 2 కోట్ల 10 లక్షల రూపాయలవిలువ గల రోడ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం చేయనున్నారు.

# కొణిదెల గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో రూ. 50 లక్షల ఆర్థిక సహాయం

**- నిర్మాణ పనులు నాణ్యతతో నాలుగు నెలల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : నందికొట్కూరు మండలంలో ఉన్న కొణిదెల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ. 50 లక్షల చెక్కును మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును జిల్లా రెవెన్యూ రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ), సెక్షన్ సూపరింటెండెంట్ లకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరిన మేరకు, తమ ఇంటి పేరు కలిగిన కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. స్వయంగా తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేశారు," అని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనల ప్రకారం, ప్రస్తుతం గ్రామంలో ఉన్న 20 కెఎల్ ,60 కెఎల్ ఓహెచ్ఆర్ (ఓవర్ హెడ్ రెజర్వాయిర్) ట్యాంకులు చాలా పాతవిగా ఉండటం, వాటి నిర్వహణ కష్టంగా మారటం వల్ల నీటి సమస్యలు తలెత్తుతున్నాయని నివేదికలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, సింగిల్ విలేజ్ స్కీమ్ క్రింద 90కెఎల్ సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఇలాంటి అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలను కాపాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలుగు నెలలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇదే సందర్భంగా ఆమె ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత, నందికొట్కూరు ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి తన సామాజిక బాధ్యతను చాటుతూ తన పుట్టిన ఇంటి పేరుతో ఉన్న గ్రామం అభివృద్ధికి ముందుకొచ్చారని, ఇది ఒక ప్రేరణాత్మక చర్యగా నిలిచే అవకాశముందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. డిఆర్ఓ రాము నాయక్, ఏఓ రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అరికట్టాలి



**– బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి**

మన గళం డోన్ నంద్యాల జిల్లా విత్తన ఉత్పత్తికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది, ఇక్కడి విత్తనాలు చుట్టూ ఉన్న నాలుగు రాష్ట్ర లకు ఎగుమతి అవుతూన్నాయి, దీనితో నంద్యాల జిల్లా లో విత్తనాలకు బాగా డిమాండ్ పెరిగింది, దీనిని అదునుగా చూసుకొని నకిలీ రాయుళ్లు నకిలీ విత్తనాలు ప్యాకింగ్ చేసి రైతులకు అంటగడుతున్నారు, దానితో రైతులకు ఆ విషయం తెలియక రైతులు పంట వేస్తారు, కానీ దిగుబడి రాదు పెట్టిన పెట్టుబడి రాకపోతే రైతు ఆత్మహత్య చేసుకుంటాడు, కావున రైతులకు అన్యాయం జరగకుండా నకిలీ విత్తనాలు తయారు చేసే వారిపై చెర్యలు తీసుకోవాలి అని, వాటిని అమ్మే షాపుల లైసెన్స్ రద్దు చేయాలి అని కోరారు, నకిలీ విత్తనాల ఫై దాడులు చేయాల్సిన అధికారులు వారి మామ్ముల్లమత్తులో దాడులు చేయడం లేదు అని వారి ఫై చెర్యలు తీసుకోవాలి అని డోన్ పట్టణానికి చెందినబీజేపీ కిసాన్ మోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి %ఘూా% గారిని కలసి వినతి పత్రం ఇచ్చారుబి వారు సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు చేయాలి తీసుకోని విజిలెన్స్ కమిటీ ని రంగంలో దింపుతాము అన్నారు,ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామి రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, విష్ణు వర్ధన్ రెడ్డి, లక్ష్మి రెడ్డి మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# రెయిన్ బో పాఠశాలను సిజ్ చేయాలి

**– ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ నేతల డిమాండ్**
**– పరిమితికి మించి అడ్మిషన్స్ చేసుకుంటున పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**
**– నందవరం ఇంఛార్జ్ ఎంఈఓ రామాంజనేయులుకి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు**



మన గళం,నందవరం : రెయిన్ బో పాఠశాలను సిజ్ చేయాలని ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా రెయిన్బో పాఠశాల యాజమాన్యం వ్యవహరించడం జరుగుతుందనీ పాఠశాలలో ఉన్న వాహనాలుకు సరైన ఫిట్నెస్ లేకుండా వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం దారుణమనీ పాఠశాలలో మౌలిక వసతులు మరుగుదొడ్లు పరిశుభ్రత శానిటేషన్ ఇతర వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డొనేషన్ల రూపంలో ఫీజుల రూపంలో దీనికి అదనంగా బుక్స్ ఫీజు అని యూనిఫామ్ ఫీజు అని ఇతర ఫీజులు తో కలిపి వేలకు వేలు వసూలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. అంతే కాకుండా ఆ పాఠశాలల గదులలో విద్యార్థులను పరిమితికి మించి కూర్చోబెట్టడం జరుగుతుంది మరియు రంగు రంగు కరపత్రాలతో నందవరం పరిసర ప్రాంతాల్లో పంచి విద్యార్థుల తల్లిదండ్రులు ఆకర్షితులుగా చేసి అడ్మిషన్ చేసుకునే ముందు మా పాఠశాలలో చాలా తక్కువ ఫీజు ఉంటుందని చెబుతూ వారు అడ్మిషన్ అయిన తర్వాత వారు చెప్పినటువంటి దానికి మూడు నాలుగు రెట్లు అదనంగా విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరిచి వసూలు చేయడం జరుగుతుంది ఇలా చేయడం వలన పేద విద్యార్థులు తల్లితండ్రులు అయినాటువంటి వారు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు కట్టలేక భయపడాల్సినటువంటి పరిస్థితి ఈరోజు రెయిన్బో పాఠశాల కనపరుస్తూ ఉందని, గత సంవత్సరంనుంచి విద్యా అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు, ధర్నాలు చేసిన కానీ వారు మా మాటలను పెడ చెవిన పెట్టి రెయిన్బో పాఠశాల ఇచ్చేటటువంటి ముడుపులకు లొంగి యాజమాన్యాల కే వత్తాసు పలకడం సిగ్గుచేటు అని అన్నారు.ఇకనైనా విద్యాధికారులు స్పందించి తక్షణమే పాఠశాల కొత్త అడ్మిషన్లను ఆపివేసి పాఠశాలను సిజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మనోజ్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలపై మరింత ఫోకస్

మన గళం, త్వరలో పబ్లిక్ ఇష్యూకి వస్తోన్న ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్.. ఎంఎసఎంఈలకు తన సేవలను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయంగా, దేశీయంగా తమ వ్యాపారాలను విస్తరించాలనుకునే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకమైన సేవలందించనున్నట్లు సంస్థ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) సీఈఓ అతుల్ మెహతా చెప్పారు. షిప్‌రాకెట్ పోర్టల్‌పై ఇప్పటికే 3 లక్షల మంది విక్రేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుంచి దాదాపు 18 వేల మంది విక్రేతలు షిప్‌రాకెట్ ద్వారా 2 కోట్లకు పైగా ఉత్పత్తులను విక్రయించారని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఎసఎంఈలు చేసిన షిప్‌మెంట్స్ 35 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. కాగా కంపెనీ హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 32 వేర్‌హౌసెసను నిర్వహిస్తోందని మెహతా చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఢిల్లీలో డార్క్ స్టోర్స్ పేరుతో క్విక్ కామర్స్ సేవలను ప్రారంభించామని, దశల వారీగా దీన్ని ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే హైదరాబాద్‌లో డ్రోన్ ద్వారా ఉత్పత్తుల డెలివరీని చేపట్టాలని చూస్తున్నట్లు మెహతా తెలిపారు.

# సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం





మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని మూడవ అంగన్వాడి కేంద్రం నందు కోడుమూరు సి.డి.పి.ఓ .ఎన్ వరలక్ష్మి దేవమ్మ అధ్యక్షతన కిశోర వికాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ మహేశ్వర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమము కిశోర బాలికల ఆరోగ్యం, రక్షణ ,విద్య , సాధికారత మరియు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించ డానికి రూపొందించిందని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తిగా కుండా వివాహం చేస్తే చట్టరీత్య నేరమని, బాల్య వివాహలు చేయడం ద్వారా చిన్న వయసులో గర్భం దాల్చడం , గర్భస్రావం , బరువు తక్కువ పిల్లలు పుట్టడం, రక్తహీనత, తల్లి మరియు శిశువు మరణించడం జరుగుతున్నాయని తెలిపినారు.పాల్గొన్నార ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న, జిల్లా ఆర్ కె ఎస్ కె ప్రోగ్రాం టీం మల్లికార్జున, శ్వేత, సుధాకర్,ఎల్ సి పి ఓ జి శ్రీలక్ష్మి , ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప, హెల్త్ సూపర్వైజర్స్ కమాల్ సాహెబ్, ఉమా బాయ్, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత ,జరీనా, మల్లీశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ,ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు ,కిశోర బాలికలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు


# అమరావతి మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– వేశ్యల రాజధాని అనడం ఆడ జాతికే అవమానం**
**– జర్నలిస్టు కృష్ణంరాజు, వ్యాఖ్యాత కేఎస్ఆర్ వ్యాఖ్యలపై మండిపడిన టిడిపి మహిళా నాయకురాల్లు**

మన గళం,కర్నూలు సిటి : కర్నూల్లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో రోడ్డెక్కి నిరసన తెలిపిన మహిళలు అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజు, డిబేట్ నిర్వహించిన సాక్షి టివి ఛానల్ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావులపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ కర్నూల్లో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మహిళల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ మాట్లాడుతూ వైసీపీ పేటీయం బ్యాచ్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుందన్నారు. ఇలాంటి పాలన గత ఐదేళ్లు చూసిన తర్వాతనే ప్రజలు వైసీపీని సాగనంపారని.. ఇప్పటికైనా వైఎస్ జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవుపలికారు. తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వ్యక్తికి మహిళల విలువ ఏం తెలుస్తుందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు 30 వేల ఎకరాలు త్యాగం చేస్తే ఆ మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కొమ్మినేనిని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వై.ఎస్ భారతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తాడెపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామన్నారు. అనంతరం వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ సాక్షి మీడియా మహిళల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందన్నారు. వాళ్ల ఇంట్లో మహిళల గురించి ఎవ్వరూ, ఏ రోజూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. రాజధాని అంటే ఏంటో తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే చూస్తూ ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశామన్నారు. అమరావతి దేవతల రాజధాని అని సీఎం చంద్రబాబు నాయుడు అంటుంటే.. వీళ్లు వేశ్యల రాజధాని అంటూ మాట్లాడటం దారుణమన్నారు. మహిళలు వీళ్లకు వేశ్యల్లాగా కనిపిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి మహిళలను అవమానిస్తే ఆడ జాతిని అవమానించినట్లేనన్నారు. సాక్షి ఛానల్‌లో సిగ్గు లేకుండా మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పితీరాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షురాలు మారుతీశర్మ మాట్లాడుతూ సాక్షి ఛానల్‌ను వెంటనే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. భారతి రెడ్డి మహిళే కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మహిళల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. వీరిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రమణమ్మ, మాజీ కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌సిబి ముందే టైటిల్ గెలిచి ఉంటే.. ఈ ఘటన జరిగేది కాదు..




మన గళం, బెంగళూరు వేదికగా జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) విజయోత్సవ వేడుక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందడం, పులువురు తీవ్ర గాయాలకు గురి కావడం భారత క్రికెట్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ విషాధ ఘటనపై పలువురు మాజీ క్రికెటర్లు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తూనే ఉన్నారు. తాజాగా భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఓ ఆంగ్ల దినపత్రికకు రాసిన వ్యాసం వైరల్‌గా మారింది. ఈ కాలంలో గవాస్కర్ ఘటనకు దారి దీసిన విషయాలను పూచగొచ్చినట్టు వివరించాడు. బెంగళూరు ఐపిఎల్ ఆరంభంలోనే ట్రోఫీని సాధించి ఉంటే ఇలాంటి సంఘటన జరిగేది కాదని అభిప్రాయపడ్డాడు. ఐపిఎల్ ప్రారంభం నుంచే బెంగళూరు టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగడం అనవాయితీగా మారింది. అయితే 17 ఏళ్ల గడిచినా ట్రోఫీ దక్కక పోవడంతో ఛాలెంజర్స్ అభిమానుల్లో నిరాశ, నిస్పృహాలు స్పష్టంగా కనిపించాయి. ప్రతి సీజన్‌లో ఈ సల కప్ నమ్‌దే అంటూ బరిలోకి దిగడం వట్టి చేతులతో తిరిగి రావడంతో అభిమానుల్లో తీవ్ర భావోద్వేగానికి గురయ్యే వారు. కానీ ఈ సీజన్‌లో ఆర్‌సిబి ఐపిఎల్ ట్రోఫీ సాధించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయిందన్నారు. తమ కల సాకారం కావడంతో ఆనందంతో ఊగిపోయారు. రాత్రంతా సంబరాల్లో మునిగి తేలారు. తెల్లారే ఆర్‌సిబి నిర్వాహకులు విజయోత్సవాలను ఏర్పాటు చేయడం, దీన్ని చూసేందుకు అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించడంతో వారు చిన్నస్వామి స్టేడియానిక పొటెత్తారు. లక్షల సంఖ్యంలో తరలివచ్చిన అభిమానులను కట్టడి చేయడం పోలీసులకు తలకు మించిన పనిగా మారిందని, పరిస్థితి అదుపు తప్పి ఈ విషాధ ఘటన జరిగిందని గవాస్కర్ పేర్కొన్నాడు. ఆర్‌సిబి కనీసం పదేళ్ల ముందు ఐపిఎల్ గెలిచి ఉంటే ఇలాంటి ఘటన జరిగేది కాదని స్పష్టం చేశాడు.

# ఇంగ్లాండ్ కాకుండా వేరే దేశంలో ఔజ ఫైనల్ వేదిక!



మన గళం, జూన్ 11న లార్డ్స్‌లో జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడుతున్నాయి. ఇది మూడవ ఎడిషన్ కాగా, ఆస్ట్రేలియా వరుసగా రెండో టైటిల్ కోసం బరిలోకి దిగుతోంది. ఇంగ్లాండ్ వేదికగా మూడు ఫైనల్స్ జరగడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కొత్త ఆతిథ్య విధానాన్ని ప్రతిపాదించాడు. భారత్ 2027 ఫైనల్‌కు ఆతిథ్య హక్కుల కోసం ప్రయత్నిస్తోంది. లార్డ్స్ వేదికపై వాతావరణ ప్రభావం మ్యాచ్‌పై కీలకం కానుంది. ఆస్ట్రేలియా జట్టు జూన్ 11న లార్డ్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌లో భాగంగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు రెండు సార్లు నిర్వహించబడిన ఈ ప్రతిష్టాత్మక రెడ్ బాల్ టోర్నమెంట్‌లో ఇది మూడో సారి. ప్రస్తుతం డిఫెండింగ్ చాంపియన్లుగా ఉన్న ఆస్ట్రేలియా జట్టు మరోసారి టైటిల్ గెలిచే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. ఇప్పటి వరకు జరిగిన మూడూ ఔజ ఫైనల్స్‌కి ఇంగ్లాండ్ వజగానే ఆతిథ్యం ఇచ్చింది. 2021లో సౌతాంప్టన్, 2023లో ది ఓవల్, 2025లో లార్డ్స్. అయితే, ఇంగ్లాండ్ జట్టు ఒక్కసారైనా ఫైనల్‌కు చేరకపోయినా, ప్రతి సారి వారికి ఆతిథ్య హక్కులు రావడం అభిమానుల్లో అసంతృప్తిని కలిగించింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఔజ ఫైనల్‌ను ఇంగ్లాండ్ కాకుండా ఇతర దేశాల్లో నిర్వహించాలని సూచించాడు. "లాజిస్టిక్స్ పరంగా చూస్తే ఒకే వేదిక ఉండటం సరళమైనది. కానీ గత సారి విజేతగా నిలిచిన జట్టే తరువాతి సారి ఆ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వాలనే ఆలోచన బాగుంటుంది. లేదా ప్రతి సారి లార్డ్స్ వేదిక అయితే కూడా మంచి ఐడియా" అని పాట్ కమిన్స్ అన్నారు. అంతేగాక, బీసీసీఐ కూడా 2027 ఔజ ఫైనల్‌కు ఆతిథ్య హక్కులు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. గత నెల జింబాబ్వేలో జరిగిన ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో బీసీసీఐ 2027 ఫైనల్‌ను భారత్‌లో నిర్వహించేందుకు తమ ఆసక్తిని తెలిపిందని ఎవ్తవ +ఋుతీఎఋుఅ నివేదిక పేర్కొంది. బీసీసీఐ మాజీ కార్యదర్శి జయ్ షా ప్రస్తుతం ఐసీసీ బాధ్యతల్లో ఉన్నందున, భారత్‌కు మంచి అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. క్రికెట్‌లో అత్యున్నత స్థాయి టెస్ట్ ఫార్మాట్‌కు గర్వకారణంగా నిలిచిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ జూన్ 11, 2025 న లార్డ్స్ మైదానంలో ప్రారంభమవుతోంది. ఇందులో ఆస్ట్రేలియా మరియు దక్షిణాఫ్రికా జట్లు తలపడుతున్నాయి. ఇది మూడో ఎడిషన్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ కాగా, గత రెండు ఫైనల్స్‌లో భారత్ పరాజయాన్ని ఎదుర్కొంది. ఆస్ట్రేలియా జట్టు ఇప్పటికే 2023 ఫైనల్‌లో భారత్‌ను ఓడించి తమ ఆధిపత్యాన్ని చూపించింది. ఇప్పుడు వరుసగా రెండో టైటిల్‌కి ఆశలు పెట్టుకుంది. పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో స్టీవ్ స్మిత్, మర్నస్ లాబుషేన్, మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్ లాంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారు.

# అల్కరాజ్ అదరహో..



మన గళం, : ప్రపంచ పురుషుల టెన్నిస్‌లో సరికొత్త ప్రత్యర్థులుగా జన్నిక్ సినర్ (ఇటలీ), కార్లొస్ అల్కరాజ్ స్పెయిన్)లు అవతరించారు. వీరి ఆట దశాబ్దాలపాటు ప్రపంచ టెన్నిస్‌ను శాసించిన రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్), రఫెల్ నాదల్ (స్పెయిన్), నొవాక్ జకోవిచ్ (సెర్బియా)లను తలపిస్తోంది. కిందటి ఏడాది జరిగిన గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో అల్కరాజ్, సినర్‌లు రెండేసి ట్రోఫీలను గెలుచుకున్నారు. తాజాగా ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన రెండు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో సినర్, అల్కరాజ్ చెరో ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను సినర్ గెలుచుకోగా, అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచాడు. ఆదివారం ఐదు గంటలకు పైగా సాగిన హెూరాహెూరీ సమరంలో అల్కరాజ్ విజయం సాధించాడు. సినర్ చివరి వరకు గట్టి పోటీ ఇచ్చినా రన్నరప్‌తో సరిపెట్టుకోక తప్పలేదు. అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోవడం కెరీర్‌లో ఇది రెండోసారి. కిందటి ఏడాది కూడా అతను విజేతగా నిలిచాడు. ఇక సినర్‌తో జరిగిన ఫైనల్లో ఓటమి అంచుల వరకు వెళ్లిన అల్కరాజ్ అసాధారణ పోరాట పటిమతో టైటిల్‌ను దక్కించుకోవడం ప్రపంచ టెన్నిస్ రంగాన్ని ఆశ్చర్యంలోకి నెట్టింది. అతని ఆట ప్రపంచ టెన్నిస్ దిగ్గజం త్రయం ఆటను గుర్తుకు తెచ్చింది. ఫెదరర్, నాదల్, జకోవిచ్‌లు ఎలా అయితే చివరి వరకు పట్టువీడకుండా పోరాడుతారో అల్కరాజ్ కూడా అలాగే ఆడి ట్రోఫీని గెలుచుకోవడం విశేషం. ఒక్క గేమ్ ఓడితే చాలు ఓటమి పాలయ్యే స్థితి నుంచి టైటిల్ సాధించే దాకా సాగిన అల్కరాజ్ ఆట తీరును ఎంత పొగిడినా తక్కువే. ప్రపంచ గ్రాండ్‌స్లామ్ చరిత్రలోనే అతని ఆట చిరకాలం తీపి జ్ఞాపకంగా ఉండి పోవడం ఖాయం. సినర్ నోటిదాకా వచ్చిన ట్రోఫీని అల్కరాజ్ లాగేసుకున్న తీరును చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ విజయం అల్కరాజ్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తన ఆరాధ్య ఆటగాడు నాదల్‌ను తలపిస్తూ అల్కరాజ్ చేసిన పోరా ట పటిమను అభిమానులు ఎప్పటికీ గుర్తించుకుంటారు. గతంలో ఫెదరర్, నాదల్, జకోవిచ్‌ల మధ్య కూడా ఫైనల్లో పోరు ఇలాగే ఉండేది. తాజాగా సినర్, అల్కరాజ్‌ల మధ్య పోరు కూడా త్రయం ఆటను గుర్తు చేసింది. రానున్న రోజుల్లో సినర్, అల్కరాజ్‌ల మధ్యే గట్టి పోటీ ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఫైనల్లో ఓడినా సినర్ పోరాట పటిమను తక్కువ చేసి చూడలేం. కీలక సమయంలో ఒత్తిడికి గురి కావడం వల్లే అతను ఓటమి పాలు కావాల్సి వచ్చింది. ఇకపై జరిగే ప్రతి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో కూడా సినర్, అల్కరాజ్‌ల మధ్య పోటీ ఉండే అవకాశాలున్నాయి.

# టెస్టు సిరీస్‌కి ముందు పంత్ వార్నింగ్.. సిక్సర్‌తో స్టేడియం రూఫ్ బద్దల్



మన గళం, ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ముందు రిషభ్ పంత్ తన పవర్‌ఫుల్ ఫామ్‌ను మళ్లీ అందుకున్నట్టు కనిపిస్తోంది. ప్రాక్టీస్‌లో స్టేడియం పైకప్పును సిక్స్‌తో పగలగొట్టి తన అగ్రెషన్ చూపించాడు. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని యువ జట్టులో పంత్ వైస్ కెప్టెన్‌గా కీలక పాత్ర పోషించనున్నాడు. విరాట్, రోహిత్ లేని సందర్భంలో భారత యువ ఆటగాళ్లకు ఇది తొలి పెద్ద పరీక్ష. జూన్ నుంచి ఆగస్టు వరకు ఐదు టెస్టుల సిరీస్ ఇంగ్లండ్‌లో జరగనుంది. ఇంగ్లండ్ బెజ్‌బాల్ స్టైల్‌కి భారత బౌలింగ్ ఎలా తీరుస్తుందో అన్నదే ప్రధాన ఆసక్తికర అంశం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రిషభ్ పంత్ తన అత్యుత్తమ ఫామ్‌లో లేకపోయినా, చివరి మ్యాచ్‌లో శతకంతో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు, ఇంగ్లండ్‌లో జరగనున్న కీలక ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు అతడు మళ్లీ తన పాత 'క్లీన్-హిట్టింగ్' మేజిక్‌ను తిరిగి పొందినట్లు కనిపిస్తోంది. టెస్టు క్రికెట్‌లో దూకుడైన ఆటతీరు విషయంలో రిషభ్ పంత్‌కు సమానులు చాలా తక్కువమంది మాత్రమే ఉంటారు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ భారత జట్టు అతని దూకుడే ఆశిస్తోంది. తాజాగా, అతను వాషింగ్టన్ సుందర్ వేసిన బంతిని శక్తివంతంగా స్లాగ్ స్వీప్ చేస్తూ, నేరుగా స్టేడియం పైకప్పును ఢీకొట్టి పగలగొట్టాడు. ఈ వీడియోను జుూాచీఎతీఅఎఱఅటఓ తమ అధికారిక (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేసింది. ఇది పంత్ ప్రత్యేకతకు నిదర్శనం. ఇంగ్లండ్ బలమైన టీమ్ అయినప్పటికీ, పంత్ ఆటతీరు భారతానికి పెద్ద బలంగా మారనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు టెస్టుల నుంచి రిటైర్ కావడంతో, పంత్‌కు ఈ సిరీస్‌లో పెద్ద బాధ్యత ఉండనుంది. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని జట్టులో పంత్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. 2018లో ఇంగ్లండ్ టూర్‌లోనే టెస్టు అరంగేట్రం చేసిన పంత్, అక్కడ 9 టెస్టుల్లో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. తెలుపు బంతితో తడబడినా, టెస్టుల్లో మాత్రం అతడు ఎప్పుడూ నమ్మకమైన ఆటగాడిగా నిలుస్తూ పలు జ్ఞాపకంగా నిలిచే ఇన్నింగ్స్‌లు ఆడాడు. జూన్ చివరి వారం నుంచి ఆగస్టు మధ్య వరకు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగనుంది. ఇంగ్లండ్ "బెజ్‌బాల్" స్టైల్‌పై భారత స్పిన్ ం పేస్ బలాలు ఎలా ప్రభావం చూపిస్తాయో చూడాలి. ఇంగ్లండ్ గడ్డపై భారత యువకుల తరం సంచలనం చేస్తుందా? గిల్-పంత్ జోడీకి ఇది పరీక్షా సమయం కానుంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు నికోలస్ పూరన్ వీడ్కోలు!



మన గళం, అంతర్జాతీయ క్రికెట్ నుంచి మరో స్టార్ ప్లేయర్ తప్పుకున్నాడు. వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ మూడు ఫార్మట్లకు వీడ్కోలు పలికాడు. 29 ఏండ్ల వయస్సులోనే రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ ప్రపంచానికి షాకిచ్చాడు. విండీస్ వికెట్ కీపర్-బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. అయితే ఫ్రాంచైజ్ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని వెల్లడించారు. దక్షిణాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన కొన్ని రోజుల వ్యవధిలోనే పూరన్ అంటర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవడం విశేషం. ఈమేరకు పూరన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని, అయినప్పటికీ చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా అని రాసుకొచ్చాడు. 'చాలా ఆలోచించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నా. తాము ఎంతో ఇష్టపడే ఈ ఆట చాలా ఇచ్చింది. ఇస్తూనే ఉంటుంది. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యంవహించే అవకాశం ఎంతో ఆనందాన్ని, మరపురాని జ్ఞాపకాలు మిగిల్చింది. ఆ మెరూన్ రంగు ధరించడం, జాతీయగీతం కోసం నిలబడటం, మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ పూర్తిస్థాయిలో ప్రదర్శన ఇవ్వడం. నిజంగా మాటల్లో చెప్పడం కష్టం. కెప్టెన్‌గా జట్టును నడిపించడం నేను ఎల్లప్పుడూ గుర్తుంచుకునే గౌరవం' అని రాసుకొచ్చారు. నాపై చూపిన అమితమైన ప్రేమకు ధన్యవాదాలు, కష్ట సమయాల్లో నావెంటే ఉన్నారంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రయాణంలో నాతో కలిసినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకం, మద్దతు తనను ముందుకు నడిపించాయని చెప్పారు. విండీస్ తరఫున 61 వన్డేలు ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ 1983 రన్స్ చేశాడు. వాటిలో 3 సెంచరీలు ఉన్నాయి. 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. ఇటీవల ఐపీఎల్ 2025 సీజన్‌లో తన పవర్ ఏంటో చూపించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ గ్రౌండ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. 14 మ్యాచ్‌ల్లో దాదాపు 200 స్ట్రైక్ రేట్‌తో 524 పరుగులు సాధించాడు. విడీస్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన పూరన్.. మరో 8 నెలల్లో పొట్టి ప్రపంచకప్ ఉండగా తప్పుకోవడం గట్టి ఎదురుదెబ్బేనని చెప్పొచ్చు.

# రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈరోజు సాయంత్రం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కోడుమూరు మండలంలోని రైతులకు 22,29,50,000 అన్నదాత సుఖీభవ పథకం కింద మంజూరైనట్లు తెలియజేశారు. అలాగే రైతులకు కావాల్సిన సబ్సిడీ విత్తనాలు కంది, మొక్కజొన్న, వేరుశనగ, కొర్రలకు 40% రాయితీతో రైతు సేవ కేంద్రంలో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కనీస మద్దతు ధర వరి ,మొక్కజొన్న, పత్తికి లభించనున్నట్లు ఆయన వెల్లడించారు. పండ్ల తోటల పెంపకం దారులకు 5 ఎకరాలు లోపు ఉన్నటువంటి సన్న కారు రైతులకు 100% సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. స్ప్రింకర్లు స్ప్రేయర్లు కూడా సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. అలాగే రైతులకు సబ్సిడీ తో మినీ ట్రాక్టర్లు ఇవ్వనున్నట్లు తెలియజేశారు పత్తి రైతు భూసార పరీక్షలు చేయించుకొనుట కొరకు తగిన ఏర్పాట్లు చేశామని ఈ అవకాశాన్ని కోడుమూరు మండల రైతులందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సాలు రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్, రామకృష్ణారెడ్డి స్థానిక అధికారులు మరియు ప్రజలు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు గంగాధర్ నాయుడు, గోపాల్ నాయుడు, బ్రిటిష్ రాముడు, రవీంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ఎంఇ వ్యాపారులకు మరింత మద్దతు




మన గళం : ఎంఎస్ఎంఇ వ్యాపారాలకు మరింత మద్దతును అందించనున్నామని షిప్‌రాకెట్ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) అతుల్ హెహతా అన్నారు. చిన్న వ్యాపారాల ఉత్పత్తుల రవాణ, అమ్మకాలకు సొల్యూషన్స్‌ను అందిస్తున్నామన్నారు. ఆ వర్గాలకు మరింత చేరువ కావడానికి హైదరాబాద్‌లో షిప్‌రాకెట్ యాత్ర 2025ను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అతుల్ మెహతా మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని ఎంఎస్ఎంఈ వర్తకులకి అవసరమైన సాధనాలు, సాంకేతికతను సమకూర్చడంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం డెలివరీకి మూడు రోజులు పడుతోందన్నారు. త్వరలోనే ఇక్కడ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా డెలివరీ సమయాన్ని మూడు గంటలకు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ”తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు షిప్‌రాకెట్ ప్లాట్‌ఫాంలో 18,000 మంది పైగా విక్రేతలు చేరారు. తద్వారా ఈ రెండు రాష్ట్రాలు షిప్‌రాకెట్‌కు వ్యూహాత్మక మార్కెట్లుగా ఆవిర్భవించాయి. ఈ విక్రేతలు మొత్తం మీద 2 కోట్ల షిప్‌మెంట్లకు దోహదపడ్డారు. 2024–25లో తెలుగు రాష్ట్రాల నుంచి షిప్‌మెంట్ల పరిమాణం వార్షిక ప్రాతిపదికన 25 శాతం వృద్ధితో 35 లక్షల పైగా షిప్‌మెంట్ల స్థాయికి చేరింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో వృద్ధిని అంచనా వేస్తున్నామన్నారు. డ్రోన్‌లతోనూ డెలివరీ సేవలను అందుబాటులోకి తేనున్నామన్నారు.

# 3400 కిలోల అక్రమ బంగారం సీజ్



మన గళం : సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2024–25 మధ్యకాలంలో ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నుల బంగారాన్ని అంటే 3400 కిలోల స్మగ్లింగ్ ద్వారా పట్టుబడినట్లు, ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా చేఇనట్లు తెలిపారు. ఢిల్లీలో కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడించారు. ఇప్పుడు అక్రమంగా రవాణా చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని ౡ్రావీద్వారా శుద్ధి చేసి ఆపై కి అందజేస్తారు అని సీతారామన్ అన్నారు. 2023–24లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది. అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవ్యీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది. ౡ్రావీజ×ూ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో ౡ్రావీజ×ూ 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2016–17లో ౡ్రావీజ×ూ కూడా తన అప్పులన్నింటినీ తిరిగి చెల్లించిందని అన్నారు. 2023–24లో కంపెనీ రూ.364 కోట్ల డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. ఇది దాని ఆర్థిక పరిస్థితిని చూపిస్తుంది. ప్రస్తుతం ౡ్రావీజ×ూ వృత్తిపరమైన పద్ధతిలో నడుస్తోందని, దానికి నవరత్న హోదా ఇవ్వడాన్ని కూడా పరిగణించవచ్చని సీతారామన్ అన్నారు

# నాలుగో రోజూ లాభాలొచ్చాయ్

మన గళం : భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు గతవారం ఆర్‌బీఐ రెపో రేటును 0.50 శాతం తగ్గించిన నేపథ్యంలో మదుపరులు వడ్డీ రేట్ల ప్రభావిత రంగాలైన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహనం, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెంచడం ఇందుకు దోహదపడింది. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 480 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్ల వృద్ధితో 25,103.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి ఈ ఏడాదిలో ఇదే గరిష్ఠ ముగింపు స్థాయి. లలిత జువెలరీ రూ.1,700 కోట్ల ఐపీఓ: తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో షోరూమ్‌లను నిర్వహిస్తున్న స్వర్ణ, వజ్రాభరణాల విక్రయ సంస్థ లలిత జువెలరీ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా మొత్తం రూ.1,700 కోట్లు సమీకరించాలనుకుంటున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. అందులో రూ.1,200 కోట్లు తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు.

# ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రాపిడో..

మన గళం నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. చీ=ూ× 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది.. బైక్, టాక్సీ యాప్ సేవలను అందించే రాపిడో కంపెనీ భారతదేశంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించబోతోంది. కంపెనీ ఈ నిర్ణయం తర్వాత స్విగ్గీ, జొమాటో కఠినమైన సవాలును ఎదుర్కోబోతున్నాయి. స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీని ఇస్తుంది.నివేదికల ప్రకారం, రెస్టారెంట్లకు చాలా తక్కువ కమీషన్ అందించడం ద్వారా రాపిడో మార్కెట్‌ను పెంచుకోవాలని యోచిస్తోంది. ఆర్డర్ ధర ఆధారంగా రెస్టారెంట్ల నుండి రాపిడో 8–15 శాతం కమీషన్ వసూలు చేస్తుంది. ఈ ధర జొమాటో, స్విగ్గీ 16–30 శాతం కంటే చాలా తక్కువ. నివేదికల ప్రకారం, రాపిడో రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లకు రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు రూ.50 స్థిర రుసుము వసూలు చేస్తుంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. చీ=ూ× 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది. ప్రస్తుతం యాప్ బైక్, ఆటో, ఆటో షేర్, పార్సెల్, క్యాబ్ ఎకానమీ, క్యాబ్ ప్రీమియం వంటి సేవలను అందిస్తోంది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించిన మొదటి యాప్ రాపిడో కాదు. గతంలో ఓలా 2015లో ఓలా కేఫ్‌ను ప్రారంభించడానికి విజయవంతమైన ప్రయత్నం చేసింది. 2017లో ఫుడ్‌పాండా ఇండియాను కొనుగోలు చేసింది. ఇటీవల ఓలా ప్రభుత్వ మద్దతుగల డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా తిరిగి ప్రవేశించింది. అదేవిధంగా ఉబెర్ 2017లో భారతదేశంలో ఉబెర్ ఈట్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది. కానీ అది విజయవంతం కాలేదు. అలాగే ఉబెర్ తన వ్యాపారాన్ని జోమాటోకు విక్రయించడం ద్వారా మార్కెట్ నుండి నిష్క్రమించింది. దీనిలో ఉబెర్ జొమాటోలో 10 శాతం వాటాను పొందింది.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310